సంచలన తెలుగు దినపత్రిక
PRGI : T/TG/2026/0126/4786/1242
హంస కలం వార్త
HAMSA KALAM VARTA
తెలంగాణ-ఆంధ్రప్రదేశ్, సంపుటి : 04, సంచిక : 57, ఎడిటర్ :వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4 రూ/




# ఇరాన్‌తో చర్చలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

- ఇరాన్‌తో శాంతి చర్చలపై ట్రంప్ ఆశాభావం
- శుక్రవారం శుభవార్త ఉండొచ్చన్న అమెరికా అధ్యక్షుడు
- ట్రంప్ వ్యాఖ్యలను కొట్టిపారేసిన ఇరాన్
- చర్చలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టీకరణ

ఇరాన్‌తో రెండో విడత శాంతి చర్చలపై శుక్రవారం నాటికి 'శుభవార్త' వెలువడొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే 36 నుంచి 72 గంటల్లో చర్చలు పునఃప్రారంభం కావచ్చని ఇవాళ 'న్యూయార్క్ పోస్ట్' కథనాన్ని ప్రచురించింది. దీనిపై ట్రంప్ స్పందిస్తూ - మిగతా 2 లో

# గుజరాత్ పోర్టుకు వస్తున్న నౌకను సీజ్ చేసిన ఇరాన్

- రెండు కంటైనర్లను సీజ్ చేసిన ఐఆర్జీసీ
- పనామా జెండా, లైబీరియా జెండా కలిగిన నౌకల సీజ్
- నౌకలు తమ ఆధీనంలో ఉన్నట్లు ప్రకటించిన ఇరాన్ మీడియా



హార్మూజ్ జలసంధి వద్ద కీలక పరిణామం చోటు చేసుకుంది. గుజరాత్ పోర్టుకు వస్తున్న నౌక సహా రెండు కంటైనర్లను ఇరాన్ సీజ్ చేసింది. కాల్పుల విరమణ గడువును పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ - మిగతా 2 లో

# ఏపీ ప్రజలకు బిగ్ అలర్ట్

**ఈ 76 మండలాల్లో తీవ్ర వడగాల్పులు**



అసలే వేసవి కాలం.. నిప్పుల కొలిమిలా సూర్యుడు మండిపోతున్నాడు. రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో.. ప్రజలు ఎండ వేడికి అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో తాజాగా ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీలు చేసింది. అసలే వేసవి కాలం.. నిప్పుల కొలిమిలా సూర్యుడు మండిపోతున్నాడు. రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో.. ప్రజలు ఎండ వేడికి అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో తాజాగా

## కార్యకర్తనుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాకా లోకేశ్ రాజకీయ ప్రస్థానం

**లోకేష్ ను రాజకీయాల్లో ప్రత్యర్ధులు హేళన చేశారు. విమర్శలతో మానసికంగా ఇబ్బంది పెట్టారు.**

**ఇపుడు రాజకీయాల్లో తోపుగా మారారు.**



రాజకీయ ప్రత్యర్థులకు నిప్పుగా మారారు. రాజకీయాలంటే... ఎన్నో సవాళ్లు.... రాణించడం ఆషామాషీకాదు... వారసత్వ విమర్శలు కుంగదీశాయి. ఎదగాలన్న ఆశతో ఓ అడుగేస్తే... నాలుగు అడుగు వెనుక్కి లాగేసే పరిస్థితులు లోకేష్ ను ముప్పుతిప్పలు పెట్టాయి. తడబడ్డ చివరకు నిలబడ్డాడు. తాజాగా టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రమోషన్ పొందారు. లోకేష్ కు ప్రత్యర్థి పార్టీ నుంచి విమర్శలు.. ఇబ్బందికర పరిస్థితులను ఎదురొడ్డి... పార్టీ అగ్రనేతలను సమన్వయం చేసుకోవడం.. సానుకూల ఆలోచనాధోరణితో యువనేత లోకేశ్ అడుగులేస్తున్నారు. విమర్శకులు సైతం ముక్కున వేలేసుకునే పరిస్థితులు చోటుచేసుకున్నాయి. రాజకీయాల్లో చెలామణి కావాలనే పట్టుదలకు ప్రజావిశ్వాసం తోడైంది. నవతర రాజకీయాల్లో తిరుగులేని నాయకుడిగా నిలబెట్టాయి.

# నెలలోగా వైద్య కళాశాలలు ప్రారంభించాలి

## అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

- సంజీవని ప్రాజెక్టు, పాపులేషన్ మేనేజ్‌మెంట్ సీఎం చంద్రబాబు సమీక్ష
- నెలలోగా పీపీపీ వైద్య కళాశాలలు పట్టాలెక్కాలని సంతానోత్పత్తి రేటు 2.1 చేరుకోవడమే లక్ష్యం కావాలని అధికారులకు ఆదేశం
- పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2026-31 త్వరలోనే తీసుకురావాలని





మెడికల్ కాలేజీల పనులు నెల రోజుల్లో ప్రారంభించేలా ఆయా సంస్థలకు అప్పగించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముందుగా ఫేజ్-1లోని 4 మెడికల్ కాలేజీలు మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఫేజ్-2లో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2026-31 త్వరలోనే తీసుకురావాలని నిర్దేశించారు. సచివాలయంలో సంజీవని ప్రాజెక్టు, పాపులేషన్ మేనేజ్మెంట్‌పై ముఖ్యమంత్రి సమీక్ష

రాష్ట్రంలో పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన

# పహల్గామ్ నెత్తుటి జ్ఞాపకం

**ఏడాది తర్వాత కూడా వీడని విషాదం..**
**ప్రధాని మోదీ భావోద్వేగ ట్వీట్**
**పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది పూర్తి**

- 'ఎక్స్' వేదికగా అమరులను స్మరించుకున్న ప్రధాని మోదీ
- ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని స్పష్టీకరణ
- ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్





జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన అత్యంత హేయమైన ఉగ్రదాడికి నేటితో సరిగ్గా ఏడాది పూర్తయ్యింది. 2025 ఏప్రిల్ 22న జరిగిన ఈ దుర్ఘటనలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకరమైన రోజుపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా భావోద్వేగంగా స్పందించారు. దాడిలో మరణించిన వారిని స్మరించుకుంటూ, వారి కుటుంబాలకు దేశం మొత్తం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉగ్రవాదంపై

## తెరుచుకున్న కేదార్‌నాథ్ తలుపులు మోదీ కీలక సందేశం



ఈ ఉదయం 8 గంటలకు భక్తుల సందర్శనార్థం తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయానికి పోటెత్తుతున్న భక్తులు అందరి యాత్ర సుఖమయంగా సాగాలని ఆకాంక్షించిన మోదీ ఆధ్యాత్మిక ప్రపంచంలో నేడు ఒక పవిత్ర ఘట్టం ఆవిష్కృతమైంది. ఉత్తరాఖండ్‌లోని అత్యంత పవిత్రమైన శ్రీ కేదార్‌నాథ్ ధామం తలుపులు నేడు భక్తుల దర్శనార్థం తెరుచుకున్నాయి. మంచు కొండల నడుమ కొలువైన కేదార్‌నాథ్ ఆలయం నేడు ఉదయం 8 గంటలకు వైభవంగా తెరుచుకుంది. వేద మంత్రోచ్చారణలు, - మిగతా 2 లో

## భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'

**పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్!**



పహల్గాం ఉగ్రదాడికి ఏడాది జర్మనీ నుంచి పాక్‌కు హెచ్చరికలు జారీ చేసిన రాజ్‌నాథ్ భారత్ సైనిక శక్తి మరింత పెరిగిందని వ్యాఖ్య పహల్గాం ఉగ్రదాడి జరిగి నేటికి సరిగ్గా ఏడాది. పహల్గాం సమీపంలోని బైసరణ్ వ్యాలీలో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జర్మనీ పర్యటనలో ఉన్నప్పటికీ, అక్కడి నుంచే పాకిస్థాన్‌కు అత్యంత శక్తిమంతమైన హెచ్చరికలు జారీ చేశారు. - మిగతా 2 లో

## ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య

**ఖర్గేకు ఈసీ నోటీసులు**




- ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్యల ఆరోపణలపై ఖర్గేకు ఈసీ నోటీసు
- 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడికి ఆదేశం
- ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈసీకి ఫిర్యాదు చేసిన బీజేపీ
- తన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించారని ఖర్గే వివరణ
- ప్రజలను భయపెడుతున్నారనే ఉద్దేశంతో అన్నానని స్పష్టీకరణ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఉగ్రవాది' అని వ్యాఖ్యానించారన్న

## కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హైకోర్టు తీర్పు

**స్పందించిన కేటీఆర్**




- ఈ తీర్పు ద్వారా కాంగ్రెస్ కుట్రలు కూలిపోయాయన్న కేటీఆర్
- హైకోర్టు తీర్పుతో తెలంగాణ ప్రజలు గెలిచారన్న కేటీఆర్
- భూమిపై గోదావరి పారినన్ని రోజులు కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరపలేరని వ్యాఖ్య

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనిపించేలా హైకోర్టు తీర్పు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# రేవంత్ కెమెరా ముందు దొరికిన దొంగ.!.

**కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన కేటీఆర్ ..**


- కసబ్ అనేటోడు తీవ్రవాది అనేది ఎంత వాస్తవమో..
- సీఎం రేవంత్ రెడ్డి ఓటుకు నోటు దొంగ అనేది కూడా అంతే వాస్తవమంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- అంతే కాకుండా ఆర్టీసీ సమ్మెపై కూడా ప్రభుత్వంపై తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు.
- 60 ఏళ్లుగా తెలంగాణకు నీళ్ళు ఇవ్వకుండా దోచుకున్న జల ద్రోహులకు ఈ తీర్పు





తెలంగాణ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ హైకోర్టు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఇచ్చిన తీర్పులపై కేటీఆర్ కాంగ్రెస్ పై మండిపడ్డారు. అంతే కాకుండా.. కసబ్ కెమెరాలో ఆధారాలతో దొరికిపోయిన తీవ్రవాది ఏలాగో రేవంత్ రెడ్డి కెమెరాలో దొరికిపోయిన దొంగ అంటూ ఫైర్ అయ్యారు. ఇన్ని ఆధారాలు ఉన్న ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిపై

## కాంగ్రెస్ రాజకీయ కుట్రలు బట్టబయలు చివరకు న్యాయమే గెలిచింది



- ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు వద్దని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- కేసీఆర్, హరీశ్ రావులకు తెలంగాణ హైకోర్టులో ఊరట
- ఇది కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుట్రలను బట్టబయలు చేసిందన్న హరీశ్ రావు
- కక్షసాధింపులు మాని రైతుల ప్రయోజనాలు కాపాడాలని ప్రభుత్వానికి హరీశ్ సూచన

కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, - మిగతా 2 లో

## ఇరాన్‌తో చర్చలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి – "అది సాధ్యమే" అని బదులివ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్‌కు అనుబంధంగా పనిచేసే 'తస్నీమ్ న్యూస్' ఏజెన్సీ ఈ మేరకు 'ఎక్స్'లో ఓ పోస్ట్ చేసింది. "ట్రంప్ మళ్లీ అబద్ధం చెప్పారు. శుక్రవారం చర్చలు జరిపే అంశంపై ఇరాన్‌కు ప్రస్తుతానికి ఎలాంటి నిర్ణయం లేదు" అని స్పష్టం చేసింది. శాంతి చర్చలకు మరింత సమయం ఇచ్చేందుకు అమెరికా ప్రకటించిన కాల్పుల విరమణను ట్రంప్ పొడిగించారు. ఈ వ్యూహ మార్పునకు పాకిస్థాన్ నాయకత్వంతో జరిపిన సంప్రదింపులే కారణమని ట్రంప్ పేర్కొన్నారు. "ఇరాన్ ప్రభుత్వం అంతర్గతంగా తీవ్రంగా చీలిపోయింది. పాకిస్థాన్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్ అభ్యర్థన మేరకు.. ఇరాన్ నేతలు ఒక ఏకీకృత ప్రతిపాదనతో వచ్చేవరకు ఆ దేశంపై దాడిని నిలిపివేయాలని నిర్ణయించాం" అని ట్రంప్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. "మా సైన్యాన్ని అప్రమత్తంగా ఉండాలని, దిగ్బంధనాన్ని కొనసాగించాలని ఆదేశించాను. ఇరాన్ ప్రతిపాదన వచ్చేవరకు కాల్పుల విరమణను పొడిగిస్తున్నాను" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హైకోర్టు తీర్పు

మొదటిపేజీ తరువాయి – అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, ఈ తీర్పు ద్వారా కూలింది కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలు అని వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పుతో ఈరోజు గెలిచింది తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు అన్నారు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు తెలంగాణలో పారుతున్న ప్రతి నీటిబొట్టు కేసీఆర్ చేసిన కృషివల్లే వచ్చిందని అన్నారు. తెలంగాణ భూమిపై గోదావరి పారినన్ని రోజులు కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరపలేరని అన్నారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో అందరికీ అసలు విషయం తెలిసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కచ్చితంగా వరప్రదాయిని అన్నారు. రూ.94 వేల కోట్లు ఖర్చయితే రూ.1 లక్ష కోట్లు అని ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీ కాదని, మూడు బ్యారేజీలు అని తెలిపారు. కాంగ్రెస్ చేసిన కుట్రల వల్ల మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని ఆరోపించారు. రాష్ట్రంలో చెక్ డ్యాంలు బాంబులు పెట్టి పేలుస్తుంటే కేంద్రం ఏం చేస్తోందని ప్రశ్నించారు.

## గుజరాత్ పోర్టుకు వస్తున్న నౌకను సీజ్ చేసిన ఇరాన్

ప్రకటిస్తూనే, పోర్టుల దిగ్బంధనం మాత్రం కొనసాగుతుందని తెలిపారు. దీనితో ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. ఈ క్రమంలో రెండు నౌకలపై ఇరాన్ ఉదయం కాల్పులు జరిపింది. అలాగే రెండు నౌకలు తమ స్వాధీనంలో ఉన్నట్లు ఐఆర్జీసీ తెలిపింది. ఇందులో ఒక నౌక గుజరాత్ తీరానికి వస్తున్న క్రమంలో చోటు చేసుకుంది. పనామా జెండా కలిగిన ఎంఎస్సీ ఫ్రాన్సిస్కా, లైబీరియా జెండా కలిగిన ఎపామినోండాస్ కార్గో నౌకలు తమ ఆధీనంలో ఉన్నట్లు ఇరాన్ మీడియా ప్రకటించింది. గ్రీస్‌కు చెందిన యూఫోరియా అనే మరో నౌకను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు ప్రకటించింది.

## తెరుచుకున్న కేదార్‌నాథ్ తలుపులు.. మోదీ కీలక సందేశం

మొదటిపేజీ తరువాయి – మేళతాళాల మధ్య సుమారు 51 క్వింటాళ్ల పూలతో అందంగా అలంకరించిన ఈ పుణ్యక్షేత్రం భక్తులకు స్వాగతం పలికింది. స్వామి వారి సందర్శనార్థ ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. మరోవైపు, రేపు విష్ణుమూర్తి నివాసమైన బద్రీనాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకోనున్నాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా భక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశాన్ని ఇచ్చారు. చార్‌ధామ్ యాత్ర మన దేశ విశ్వాసానికి, ఐక్యతకు మరియు సుసంపన్నమైన సంప్రదాయాలకు దివ్య ఉత్సవం వంటిదని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక్కరి యాత్ర సుఖమయంగా సాగాలని, బాబా కేదార్ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'

మొదటిపేజీ తరువాయి – "భారత్ తనంతట తానుగా ఎవరిపైనా దాడి చేయదు. కానీ మా పొరుగున ఒకే ఒక దేశం ఎప్పుడూ సమస్యలు సృష్టిస్తుంది. ఆ దేశం భారత్‌ను ప్రమాదంలో పడేయాలని చూస్తే... మన ప్రతిస్పందన 'డాట్, డాట్, డాట్' స్థాయిలో ఉంటుంది" అంటూ పాక్ పేరు ఎత్తకుండానే రాజ్‌నాథ్ గట్టిగా హెచ్చరించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా గతేడాది మే నెలలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి ఆయన ప్రస్తావించారు. ఆ ఆపరేషన్‌లో భాగంగా పాక్ భూభాగంలోని 9 ఉగ్రవాద శిబిరాలను, 11 వైమానిక స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఇప్పుడు మన సైనిక శక్తి మరింత పెరిగిందని స్పష్టం చేశారు. ఇటీవల పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'కోల్‌కతాపై దాడి చేస్తాం' అంటూ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కూడా రాజ్‌నాథ్ స్పందిస్తూ, భారత్ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే తగిన బుద్ధి చెబుతామని పరోక్షంగా సమాధానమిచ్చారు.

## రేవంత్ కెమెరా ముందు దొరికిన దొంగ.!

మొదటిపేజీ తరువాయి – కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎవరు ఎవరికి సహాయం చేస్తున్నారో అందరికి తెలుసని కేటీఆర్ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె వెనుక బీఆర్ఎస్ నాయకుల కుట్ర ఉందన్న పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై కూడా కేటీఆర్ సెటైరిక్ కామెంట్స్ చేశారు. గతంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మీ మ్యానిఫెస్టోలో ఉన్న 28వ పేజీలో ఒకసారి చదువుకోవాలన్నారు. కార్మికులు మీరు ఇచ్చిన హామీలే అడుగుతున్నారని కేటీఆర్ అన్నారు. అంతే కాకుండా పీసీ ఘోష్ కమిషన్ పై మండిపడ్డారు. ఇది పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కాదని, పీసీసీ నివేదిక అని గతంలో చెప్పామన్నారు. ఇవ్వాళ హైకోర్టు తీర్పుతో అక్షర సత్యం బైటపడిందన్నారు. నీళ్ళు నిండి పైనుండి పోయినా నిల్చున్న మేడిగడ్డ బ్యారేజ్‌ను పట్టుకొని నానా మాటలు అన్నారన్నారు. 60 ఏళ్లుగా తెలంగాణకు నీళ్ళు ఇవ్వకుండా దోచుకున్న జల ద్రోహులకు ఈ తీర్పు చెంపపెట్టు వంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. నిజం నిలకడ మీద తేలుతుంది అనే నానుడిని తన తీర్పుతో హైకోర్టు మరోసారి నిరూపించిందన్నారు. రాహుల్ గాంధీని తీసుకొచ్చి బ్రిడ్జి చూపించి మొత్తం ప్రాజెక్టు కూలిపోయిందని కాంగ్రెస్ పార్టీ చేసిన చిల్లర ప్రచారాలకు చెంపపెట్టుగా ఈరోజు హైకోర్టు తీర్పు ఉందన్నారు. తెలంగాణ హైకోర్టుకు మా పార్టీ తరపున, తెలంగాణ రైతాంగం తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఇవాళ కూలింది కాళేశ్వరం కాదని.. కేసీఆర్ మీద మీరు చేసిన కుట్రలు, మీ అబద్ధాలు, మీ మోసపూరిత గారడి అంటూ కాంగ్రెస్ పై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఏపీ ప్రజలకు బిగ్ అలర్ట్..

మొదటిపేజీ తరువాయి – ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీలు చేసింది. అసలే వేసవి కాలం.. నిప్పుల కొలిమిలా సూర్యుడు మండిపోతున్నాడు. రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో.. ప్రజలు ఎండ వేడికి అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో తాజాగా ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీలు చేసింది. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 76 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. మరో 134 మండలాల్లో వడగాలులు ప్రభావం ఉంటుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిన్న తిరుపతి జిల్లా వరదయ్య పాలెంలో అత్యధికంగా 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 288 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే, ఈరోజు కూడా పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఎండ తీవ్రత, వడగాల్పుల నేపథ్యంలో బయటకు వెళ్లే సమయాల్లో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. నేడు శ్రీకాకుళం జిల్లాలో 19 మండలాల్లో, విజయనగరం జిల్లాలోని 21 మండలాల్లో, అనకాపల్లి జిల్లాలో 15, పార్వతీపురం మన్యంలో మూడు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో నాలుగు మండలాల్లో, పోలవరం జిల్లాలో ఐదు, కాకినాడలో ఆరు, తూర్పుగోదావరి జిల్లాలోని రెండు మండలాల్లో, విశాఖపట్టణం జిల్లాలోని ఒక మండలంలో తీవ్ర వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఒకపక్క ఏపీలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న క్రమంలోనే వర్షాలు సైతం కురుస్తున్నాయి. నిన్న సాయంత్రం అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ వర్షం కురిసింది. పాడేరులో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. అయితే, ఈరోజు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

# ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య

మొదటిపేజీ తరువాయి – ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా, రాజకీయ గౌరవాన్ని దెబ్బతీసేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని ఈసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్‌తో కూడిన ఉన్నత స్థాయి బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి ఖర్గే వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసింది. ప్రధానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు విషం చిమ్మే వ్యాఖ్యలు చేశారని, రాజకీయాల్లో హద్దులు మీరేవారికి ఒక హెచ్చరికగా నిలిచేలా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, ప్రధానిపై ఖర్గే వాడిన భాష పట్ల బీజేపీ తీవ్ర ఆగ్రహంతో, విచారంతో ఉందని తెలిపారు. "ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అని పిలవడం కేవలం ఒక వ్యాఖ్య కాదు, ఇది యావత్ దేశాన్ని అవమానించడమే. ఇలాంటి నీచమైన ప్రవర్తనను సహించలేం" అని ఆయన స్పష్టం చేశారు.

### వివాదం నేపథ్యం.. ఖర్గే వివరణ

మంగళవారం చెన్నైలో జరిగిన ఒక మీడియా సమావేశంలో, ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఖర్గే ప్రధానిని ఉద్దేశించి 'ఉగ్రవాది' అనే పదాన్ని ఉపయోగించడంతో ఈ వివాదం మొదలైంది. అయితే, తన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించారని ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. "నేను మోదీని ఉగ్రవాది అని అనలేదు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను భయపెడుతున్నారనే ఉద్దేశంతో ఆ మాట అన్నాను" అని ఖర్గే స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో దేశంలో భయానక వాతావరణం నెలకొందని విమర్శించే క్రమంలోనే తాను ఆ వ్యాఖ్యలు చేశానని ఆయన తెలిపారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, ఖర్గే క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ రాజకీయాల స్థాయిని దిగజారుస్తోందని ఆరోపించారు.

# కాంగ్రెస్ రాజకీయ కుట్రలు బట్టబయలు చివరకు న్యాయమే గెలిచింది

మొదటిపేజీ తరువాయి – మాజీ మంత్రి టి. హరీశ్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ తీర్పు కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలను బట్టబయలు చేసిందని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. "ఎన్ని కుట్రలు పన్నినా చివరకు న్యాయస్థానాల్లో న్యాయమే గెలుస్తుందని, సత్యమే నిలుస్తుందని మరోసారి రుజువైంది" అని ఆయన అన్నారు. కేసీఆర్, హరీశ్ రావుతో పాటు పలువురు మాజీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. విచారణ కమిషన్ చట్టంలోని నిబంధనలను ఘోష్ కమిషన్ పాటించలేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను విస్మరించి జరిపిన విచారణను హైకోర్టు కొట్టివేసిందని హరీశ్ రావు తెలిపారు. వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా కమిషన్ చేసిన వ్యాఖ్యలు చెల్లవని, ఆ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని కోర్టు స్పష్టంగా చెప్పిందని ఆయన వివరించారు. ఈ తీర్పుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాటకాలు బట్టబయలయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ బురదజల్లుడు ఆపి, దెబ్బతిన్న పిల్లర్ల మరమ్మతులు పూర్తి చేసి రైతుల ప్రయోజనాలను కాపాడాలని హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం 2024 మార్చిలో జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 2025 జులై 31న ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, కేసీఆర్, హరీశ్ రావులను బాధ్యులుగా పేర్కొన్న విషయం తెలిసిందే.మెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటిస్తూనే, పోర్టుల దిగ్బంధనం మాత్రం కొనసాగుతుందని తెలిపారు. దీనితో ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. ఈ క్రమంలో రెండు నౌకలపై ఇరాన్ ఉదయం కాల్పులు జరిపింది. అలాగే రెండు నౌకలు తమ స్వాధీనంలో ఉన్నట్లు ఐఆర్జీసీ తెలిపింది. ఇందులో ఒక నౌక గుజరాత్ తీరానికి వస్తున్న క్రమంలో చోటు చేసుకుంది. పనామా జెండా కలిగిన ఎంఎస్సీ ఫ్రాన్సిస్కా, లైబీరియా జెండా కలిగిన ఎపామినోండాస్ కార్గో నౌకలు తమ ఆధీనంలో ఉన్నట్లు ఇరాన్ మీడియా ప్రకటించింది. గ్రీస్‌కు చెందిన యూఫోరియా అనే మరో నౌకను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు ప్రకటించింది.

# నెలలోగా వైద్య కళాశాలలు ప్రారంభించాలి

మొదటిపేజీ తరువాయి – నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ, ఆర్థిక, స్వర్ణ గ్రామ- స్వర్ణ వార్డు శాఖ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీలో భాగంగా మెడికల్ కాలేజీలు, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, మెడ్ టెక్ ఉత్పాదనలు, స్టార్టప్-ఇన్నోవేషన్, మెడికల్ టూరిజం కింద ఇంటిగ్రేటెడ్ వెల్నెస్ ఫెసిలిటీస్ అందించడం, స్కిల్లింగ్, అమరావతి-వీఈఆర్‌లో మెడిసిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమరావతిలో నేచరోపతి సంస్థ కేంద్ర నెలకొల్పేలా ఆయుష్ శాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని నిర్దేశించారు. ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేలా ప్రివెంటివ్ హెల్త్ విధానం, సిటిజెన్ హెల్త్ స్క్రీనింగ్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్: ఇందుకోసం పబ్లిక్ హెల్త్ డేటాను వినియోగించుకోవాలని సీఎం అన్నారు. సంజీవని ప్రాజెక్టు కింద ఇప్పటివరకు 1.08 లక్షల మందికి వైద్య సేవలు పొందారని, 2.8 లక్షల మందికి మందులు పంపిణీ చేయగా, 19 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాజెక్టు వేగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవల్ని డిజిటలైజ్ చేసినా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆశించిన స్థాయిలో పనిచేయకుంటే ఫలితాలు రావని దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రజారోగ్య రక్షణకు సంబంధించి ప్రచారం జరగడం లేదని ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గించుకునేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అనీమియా, డయాబెటిస్ వంటి వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉందన్నారు. జనాభా సంరక్షణ దిశగా అడుగులు: జనాభా నియంత్రణ నుంచి జనాభా సంరక్షణ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2.1 నుంచి 1.5కి తగ్గిందని, అత్యధికంగా కడప జిల్లాలో 1.99 ఫెర్టిలిటీ రేటు ఉంటే, అత్యల్పంగా 1.32 విశాఖపట్నంలో నమోదైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫెర్టిలిటీ రేటు 2.1 లక్ష్యంగా ముందుకు వెళ్లాలని లక్ష్యం కన్నా 6 శాతం తక్కువలో ఉన్నామని సీఎం స్పష్టం చేశారు. తల్లికి వందనం పాపులేషన్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగమేనని చెప్పారు. మన దేశ కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని దీనిని కాపాడుకునేందుకు మైక్రో ఫ్యామిలీ సంస్కృతి విస్తరించకుండా చూడాలన్నారు. జనాభా నిర్వహణ అంశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. పాపులేషన్ మేనేజ్?మెంట్‌తో పాటు ప్రజారోగ్య రక్షణకు కార్యాచరణ చేపట్టాలన్నారు. సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల ఎక్కువ మంది అనారోగ్యం పాలవుతున్నారని, పోషకాహారం-ప్రివెంటివ్ హెల్త్ పై దృష్టి పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆయుర్వేద, నేచురోపతి చికిత్సా విధానాలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా ఆస్పత్రులకు వచ్చిన రోగులకు వారి రికార్డుల ఆధారంగా డైట్ ప్యాట్రన్, పోషకాహారం అందించాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# కార్యకర్తనుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాకా లోకేశ్ రాజకీయ ప్రస్థానం

మొదటిపేజీ తరువాయి – తెలుగు దేశం పార్టీలో నెంబర్ టూ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో యువనేత లోకేశ్ రాజకీయ ప్రస్థానంపై యువ నాయకులకు ఆదర్శం. రాజకీయ కుటుంబంలో పుట్టిన లోకేశ్ రాజకీయాలకు వారసుడిగా మారేందుకు చాలాకాలం పట్టింది. తాత ఎన్టీఆర్ స్థాపించిన పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు. తెలుగు దేశం పార్టీలో చంద్రబాబునాయుడు అంచెలు అంచెలుగా ఎదిగి...ఆపార్టీకి అధ్యక్షుడిగా... రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రాతినిధ్యం వహించారు. రాజకీయ పదవులు కోరుకుంటే వచ్చేవికావు... ప్రజలు ఆశీర్వదించాలి. పార్టీలో కార్యకర్తలు కోరుకోవాలి. ఈ విధానంతో యువనాయకుడు, చంద్రబాబు కుమారుడు లోకేశ్ ఎదుగుతూ వచ్చారు. కుటుంబానికి తాత ఎన్టీరామారావు, ఆ తర్వాత చంద్రబాబునాయుడు.. వేర్వేరు సందర్భాల్లో రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వారు.. కుటుంబానికి బలమైన రాజకీయ పునాది ఉంది. వారసత్వంతో రాజకీయాల్లోకి రావాలా? వ్యక్తిగత ప్రతిభా సామర్థ్యాలతో ప్రజల్లోకి వెళ్లాలా? అనే ప్రశ్నలు లోకేశ్ ను తర్జన భర్జనకు గురిచేశాయి. అపారమైన అవకాశాలున్నాయి.. కొడుకు నాయకుడిగా ఎదిగేస్తాడని చంద్రబాబు పొరపాటున కూడా భావించలేదు.. కొడుకు లోకేశ్ ఎదుగుదలకు చంద్రబాబు ఎత్తుగడ మంచి ఫలితాన్నిచ్చింది. లోకేశ్ రాజకీయాల్లోకి రావాలనే భావన.. పార్టీ నాయకులు, కార్యకర్తల్లో కల్పించారు. కార్యకర్తల అభ్యర్థనతోనే లోకేశ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టేలా చేశారు. ఆంధ్రప్రదేశ్ మనుగడలో తెలుగుదేశం పార్టీ ఓ సంచలనం. సినీగ్లామర్ తో తాత ఎన్టీఆర్ స్థాపించిన రాజకీయపార్టీతో ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. జాతీయ రాజకీయాలను తెలుగుదేశం పార్టీ ప్రభావితం చేసేవిధంగా ఎదిగింది. ఎన్టీరామారావు వ్యక్తిగత పలుకుబడి... సినీగ్లామర్...రాజకీయాల్లో రాణించిన తీరు...అనుసరించిన విధానాలు ప్రజల్లో ప్రత్యేక ముద్రవేసుకున్నారు. సంవత్సరాలు కాదు...దశాబ్దాలు గడిచినా...తెలుగురాష్ట్రాల్లో రాజకీయాల గురించి మాట్లాడాలంటే తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం ముందు... ఆ తర్వాత... అనే ప్రస్థావన తీసుకొస్తారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీరామారావు సెన్సేషన్ క్రియేట్ చేశారు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ ఏకచత్రాధిపత్యానికి పాతరవేశారు. సరికొత్త రాజకీయాలకు బీజం వేశారు. ఆ తర్వాత 1985లో మరోసారి టీడీపీ గెలిచింది. ఆ తర్వాత 1989 ఎన్నికల్లో ఓటమి పాలైంది. ఎన్టీరామారావు చరిష్మాతో 1994 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుదేశంపార్టీ మరోసారి ప్రభంజనం సృష్టించింది. 1994 అసెంబ్లీ ఎన్నికల రత్వాత లక్ష్మీ పార్వతి జోక్యంతో 1995 సెప్టెంబర్ 1 చంద్రబాబు.. ఎన్టీఆర్ నుంచి పార్టీని చాకచక్యంగా లాక్కిని ముఖ్యమంత్రి అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చంద్రబాబు చక్రం తిప్పారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ రోజుల్లోనే పుట్టిన లోకేశ్ ను విద్యావంతుడిగా తీర్చిదిద్దే ప్రయత్నంలో చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ప్రాథమిక విద్యాభ్యాసం హైదరాబాద్ లోనే సాగింది. విద్యావంతుడిగా... ప్రతిభావంతుడిగా రాణించాలని లోకేశ్ ను అమెరికాలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో చదివించారు. అక్కడే నందమూరి బాలకృష్ణ కుమార్తె బ్రాహ్మణితో పాటు... అమెరికాలోనే ఉండి చదువుకున్నారు. 2000-2004 సంవత్సరాల మధ్య అమెరికాలోని కార్నెగీ మెల్లన్ యూనివర్శిటీలో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మాస్టర్ డిగ్రీ పూర్తిచేశారు. మేనరికమే కాదు... చిన్నప్పటినుంచి కలిసి మెలసి ఎదిగిన బ్రాహ్మణి, లోకేశ్ బాబులకు వివాహం జరిపించారు. దీంతో ఎన్టీఆర్ కుటుంబంతో చంద్రబాబు కుటుంబానికి మరింత బంధాన్ని ఏర్పరచింది. చదువు పూర్తయ్యాక వ్యాపార కార్యకలాపాల్లో రాణించాలా? రాజకీయాల్లో రాణించాలా? అనే ప్రశ్నలు చంద్రబాబునాయుడిని ఇబ్బందిపెట్టాయి. కోడలు బ్రాహ్మణికి వ్యాపార కార్యకలాపాలను అప్పగించి.. కొడుకు లోకేశ్ ను రాజకీయాల్లో అడుగుపెట్టేలా చేశారు. 2009 ఎన్నికల సమయంలో పార్టీ ప్రచార కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, టీడీపీ రాజకీయ కార్యకలాపాలను నిర్వహించడం ప్రారంభించారు. లోకేశ్ రాజకీయాల్లోకి వచ్చిన తొలిరోజుల్లో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. బాడీ షేమింగ్, మాటల్లో స్పష్టతలేమి... తడబాటుతో ట్రోలింగ్ కు గురయ్యారు. రాజకీయాల్లో పొరుగు పార్టీల్లోని నేతలకంటే... సొంతపార్టీ నేతల సూటిపోటి మాటలతో లోకేశ్ బాబు మనస్తాపానికి గురయ్యారు. తెలుగుదేశం పార్టీలోనే ఎదిగిన మహిళానేత రోజా... లోకేశ్ బాబును విమర్శలతో మానసికంగా ఇబ్బంది పెట్టారు. నోరుతిరగని మాటలతో అభాసుపాలయ్యారు. జయంతి, వర్ధంతిలకు తేడా తెలియదని, లోకేశ్ బాబు ఓ పప్పు అంటూ... ఎందరో నేతలు హేళన చేశారు. సోషల్ మీడియాలో లోకేశ్ బాబు జీవితంతో చెలగాటమాడారు. తాత ఎన్టీరామారావు పెట్టిన పార్టీలో రాజకీయంగా ఎంట్రీకి తండ్రి చంద్రబాబు విజిటింగ్ కార్డుమాత్రమేనని... లోకేశ్ నిరూపించారు. వ్యక్తిగత ప్రతిభ సామర్థ్యాలతో విమర్శకుల నోళ్లను మూయించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో విభజన రాజకీయాలు ఊహించని మలుపు తిప్పాయి. 2014 ఎన్నికల నాటికి లోకేశ్ తెలుగుదేశం పార్టీలో ప్రధాన కార్యదర్శి హోదాను సంపాదించుకున్నారు. పార్టీ నాయకులతో సమన్వయం, కార్యకర్తల కుటుంబాలకు సంక్షేమాన్ని అందించే కార్యకలాపాలతో ప్రత్యేక గుర్తింపు పొందారు. అమెరికాలో చదువుకున్న అనుభవాన్ని... సంక్షేమ పథకాలు, ఆర్థిక సాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా బదిలీ చేయించే సంచలనాత్మక విధానాలకు లోకేశ్ సూచనలు, సలహాలు పార్టీకి మంచిపేరు తెచ్చిపెట్టాయి. 2017లో ఎమ్మెల్సీ అయి రాష్ట్ర మంత్రి అయ్యారు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంనుంచి పోటీచేసి పరాజయాన్ని చవిచూశారు. వ్యక్తిగతంగా ప్రజలకు తెలియకుండా నాయకుడిగా గుర్తించలేకపోయారని లోకేశ్ తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కుమారుడు లోకేశ్ నాయకత్వాన్ని మంగళగిరి ప్రజలు విశ్వసించలేకపోయారు. దీంతో మంగళగిరి ఓటమి లోకేశ్ బాబును పరిపూర్ణ రాజకీయ నాయకుడిగా తీర్చి దిద్దాయి. మంగళగిలో విస్తృతంగా పర్యటించి...నేను మీవాడినేనని...ప్రజల్లో విశ్వాసం చూరగొన్నారు. చేనేత జీవనాధారంగా బతుకుబండిని ఈడ్చుకొచ్చే కార్మికుల కుంటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చారు. తాను ఓడిపోయినా... తండ్రి చంద్రబాబు ఓడిపోయినా..మంగళగిరి అభివృద్ధికి, ప్రజలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోడానికి దోహదమయ్యాయి. పేద కుటుంబాలను గుర్తించడం, పార్టీ నిధులతోనూ ఆర్థిక సాయం అందించి ప్రజల్లో ప్రత్యేక విశ్వాసం చూరగొన్నారు. లోకేశ్ నాయకత్వ లక్షణాలతో ముగ్ధుడైన చంద్రబాబు నాయుడు తన కొడుకు లోకేశ్ బాబును ఎమ్మెల్సీ చేశారు. మంత్రివర్గంలో చోటు కల్పించారు. ఐటీ, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. 2019నాటి ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అధికారాన్ని కోల్పోయినప్పటికీ.. లోకేశ్ బాబు ప్రజల్లోనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రంలో తెలుగుదేశంపార్టీ కనుమరుగైపోయిందనే మాటలు లోకేశ్ ను ఎంతో బాధపెట్టాయి. రాజకీయాల్లో స్వతహాగా రాణించాలని 2024లో చేపట్టిన యువగళం పాదయాత్ర సంచలనంగా మారింది. రాజకీయ జీవితంలో ఒక మలుపునకు కారణమైంది. ప్రజలతో, పార్టీ కార్యకర్తలతో నేరుగా మమేకమవ్వడం, కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడటంలో ఈ యాత్ర కీలక పాత్ర పోషించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చంద్రబాబు నాయుడు కొడుకు అనే కంటే... లోకేశ్ స్వతహాగా ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగించారు. ప్రజల్లో నానాటికీ... క్రేజీనాయకుడిగా రాణించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో దాదాపుగా కనుమరుగు అనుకున్న తెలుగు దేశంపార్టీని బలోపేతం చేశారు. చంద్రబాబు అరెస్టు అనంతర పరిణామాలతో పరిస్థితులు మారాయి. రాజమండ్రి జైలు వద్ద మామ నందమూరి బాలకృష్ణ, లోకేశ్ బాబు కలిసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను స్వాగతించిన ఘట్టం రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పునకు కారణమయ్యాయి. 2024 ఎన్నికల నాటికి లోకేశ్ పరిపూర్ణతగల నాయకుడిగా ఎదిగారు. సెన్సేషన్ క్రియేట్ చేశారు. మంగళగిరి ప్రజలే కాదు... యావత్తు ఆంధ్రప్రదేశ్ లోకేశ్ బాబును

# పహల్గామ్ నెత్తుటి జ్ఞాపకం..

మొదటిపేజీ తరువాయి – భారత్ తన పోరాటంలో ఎప్పటికీ వెనకడుగు వేయదన్నారు. "గతేడాది ఇదే రోజున జరిగిన దారుణమైన పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులను స్మరించుకుంటున్నా. వారిని ఎన్నటికీ మరచిపోలేము. ఈ నష్టం నుంచి కోలుకుంటున్న మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఒక దేశంగా మనం దుఃఖంలోనూ, సంకల్పంలోనూ ఐక్యంగా నిలబడ్డాం. భారతదేశం ఏ రూపంలోనూ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఉగ్రవాదుల హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావు" అంటూ ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

### ఏడాది క్రితం ఏం జరిగింది?

గతేడాది ఏప్రిల్ 22న దక్షిణ కాశ్మీర్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన పహల్గామ్‌లోని బైసన్ పచ్చిక బయళ్లలో ఈ దారుణం చోటుచేసుకుంది. పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఒక స్థానికుడితో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 25 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి దేశవ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం కఠిన చర్యలు చేపట్టింది. దాడి జరిగిన కొన్ని రోజులకే, మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ భూభాగంలో సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో వందకు పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టి పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక పంపింది. అంతేకాగాక పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు పారిపోకముందే వారిని మట్టుబెట్టేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టింది. ఈ రెండు ఆపరేషన్ల ద్వారా ఉగ్రవాద చర్యలను సహించేది లేదని భారత్ ప్రపంచానికి స్పష్టమైన సంకేతం ఇచ్చింది.

## ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు: సీఎం రేవంత్ రెడ్డి!

### రేపు చర్చలకు రండి ఆర్టీసీ జేఏసీకి పిలుపు!



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నారు కాగా గురువారం పలుచోట్ల కార్మికులు క్షణికావేశానికి లోనై ఆత్మహత్యయత్నం లకు పాల్పడ్డారు. వరంగల్ జిల్లా నర్సంపేట లో శంకర్ అనే ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటించు కోగా.. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు ఆయన పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్టు తెలుస్తుంది.. ఓవైపు ఆర్టీసీ కార్మికుల సమ్మెపై తెలంగాణ మంత్రి వర్గ సమావేశంలో కీలకం గా చర్చ జరుగుతుండగా. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించా రు.ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేసిన ఆయ న.. కార్మికుల సమస్యల ను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రేపు ఆర్టీసీ జేఏసీ ని చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రుల కమిటీతో చర్చలకు రావా లని కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం కార్మిక సంఘాలతో భేటీ కానుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు తొందరపడొద్దని, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. కార్మికులు ప్రాణాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే, కార్మికులు సంయమనం పాటించాలని మంత్రి శ్రీధర్‌బాబు, సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సరైంది కాదని, ఆర్టీసీ కార్మికుల పాత్ర రాష్ట్ర సాధనలో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు.

## ఏకశిలపై చెక్కబడిన 27 అడుగుల గరుత్మంతుడు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** హనుమంతుడి విగ్రహాలను మహా బలిపురం నుంచి తీసుకొచ్చి కూకట్ పల్లి లోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయం ఎదుట ప్రతిష్ఠించిన స్థపతులు, వారి సహాయకులకు కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు ఘనంగా సత్కరించారు. స్వామివారి శాలువాతో సత్కరించి నగదు బహుమానం అందించారు. ఈ సందర్భంగా మహాబలిపురం లో దేవతా విగ్రహాల రూపకల్పన కర్మాగారం విశిష్టతను వివరిస్తూ ఏక శిలపై చెక్కిన హనుమంతుడు గరుత్మంతుడి విగ్రహాలతో కూకట్ పల్లి రామాలయ ప్రాంగణం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందనీ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ నాయినేని తులసి రావు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నాలను తొలగించి విజయం చేకూర్చే దైవం విజయ గణపతి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** 132 - జీడిమెట్ల డివిజన్ న్యూ వివేకానంద నగర్ లో నూతనంగా నిర్మించిన విజయ గణపతి దేవాలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... విఘ్నాలను తొలగించి విజయం చేకూర్చే దైవం విజయ గణపతి అని అన్నారు. స్వామి వారి కరుణా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎస్. దాస్ గౌడ్, కె. బుచ్చి రెడ్డి, బి. ఆర్. విశాల్, ఆర్. అనిల్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ భవాని శివశంకర్ స్వామి వారి దేవాలయ ద్వితీయ పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన జనసేన నాయకులు: ప్రేమ కుమార్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దేవాలయ ప్రాంగణంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ భవాని శివశంకర్ స్వామి వారి దేవాలయ ద్వితీయ పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలలో జరిగిన ప్రత్యేక పూజలకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ కి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మోహన్ రావు ,ఈశ్వరరావు ,గాంధీ , కృష్ణ ,తంగం శ్రీనివాసరావు, బండారు ప్రసన్నాంజనేయులు , తుంగం రామారావు ,పవన్ ,నీలకంఠం జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న ఆర్టీసీ డ్రైవర్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** నర్సంపేట డిపోలో ఓ ఆర్టీసీ డ్రైవర్ నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న మనస్తాపంతో డ్రైవర్ శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు తెలుస్తోంది. తోటి సిబ్బంది వెంటనే మంటలు ఆర్పి, హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. దీంతో కార్మికులు డిపో ఎదుట ఆందోళనకు దిగి, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## టీజీఎస్ ఆర్.టి.సి సూపర్ వైజర్ అసోసియేషన్

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** ప్రభుత్వం ఇచ్చిన జీవో 66 ఐ.ఎ.ఎస్.ల కమిటీని సూపర్ వైజర్ అసోసియేషన్ స్వాగతిస్తుంది. ఈ మేరకు ప్రజా పాలన ప్రభుత్వానికి, టీజీఎస్ ఆర్టీసీ వీసీ అండ్ ఎండీ కి ప్రత్యేక కృతజ్ఞతలు. ప్రభుత్వం ఆర్టీసీ సమస్యలపై చాలా సానుకూలంగా ఉంది. త్వరలో అన్ని సమస్యలపై పరిష్కారం అవుతాయని ఆశాభావంతో ఉండటం వల్ల సూపర్ వైజర్ అసోసియేషన్ సమ్మెలో పాల్గొనడం లేదు. (కె.వాసుదేవ రావు) జనరల్ సెక్రటరీ, సూపర్ వైజర్ అసోసియేషన్ టీజీఎస్ ఆర్.టి.సి



# ఇస్కాన్ కూకట్ పల్లి మొదలు పెట్టిన గీతా సమ్మర్ క్యాంప్ 2026 ఎంతో ఘనంగా మొదలైంది





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** 250 కంటే పైగా పిల్లలు ఈ సమ్మర్ క్యాంప్ రిజిస్ట్రేషన్ చేసుకొని, అందరు మొదటి రోజునే ఎంతో ఉత్సాహంగా హరినామ సంకీర్తనతో ఈ కార్యక్రమాన్ని సుసంపన్నం చేశారు. గీతా సమ్మర్ క్యాంప్ కూకట్ పల్లి లోని పి ఎన్ ఎం స్కూల్ లో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గారు అలాగే పి ఎన్ ఎం స్కూల్ ప్రెసిడెంట్ ఎ.జలవెందర్ , స్కూల్ ప్రిన్సిపాల్ ఏం ఎస్. సుధ తో పాటు ఇస్కాన్ కూకట్ పల్లి ప్రెసిడెంట్ మహాశృంగా దాస్ ప్రభుజి ఎంతో విజయవంతంగా ఈ ప్రారంభోత్సవాన్ని మొదలుపెట్టారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ "పిల్లలకు ఎంతో అవసరమైన జ్ఞానాన్ని, క్రమశిక్షణని ఇస్కాన్ కూకట్ పల్లి ప్రెసిడెంట్ మహాశృంగా దాస్ ప్రభుజి కొన్ని ఏళ్ల నుండి ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే క్రమశిక్షణ లేకపోవడం వల్లనే పిల్లలు తప్పుడు మార్గాన్ని ఎంచుకుంటూ, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అని చెప్పి, ప్రస్తుత యువతరానికి గీతా సమ్మర్ క్యాంప్ యొక్క అవశ్యకతను తెలియచేశారు. ఎన్ని ఖరీదైన సమ్మర్ క్యాంప్లు ఉన్నా ఇస్కాన్ సమ్మర్ క్యాంప్ జాయిన్ చేస్తున్న వారి తల్లిదండ్రులకి అభినందనలు తెలియచేశారు. "ఇక్కడ ఈ 9 రోజుల క్యాంప్ చివరి రోజు వరకు మీ పిల్లలలో జ్ఞానం, యోగ, క్రమశిక్షణ ఇలా అన్ని మీరు చూడవచ్చు" అని చెప్పి తన ప్రసంగాన్ని ముగించారు. పి ఎన్ ఎం ప్రెసిడెంట్ జలవెందర్ మాట్లాడుతూ: "న ఎమ్మెల్యే కి, రిజిస్ట్రేషన్ చేసుకున్న పిల్లలకి అభినందనలు ఈ కార్యక్రమం జరగడం తమకి సంతోషకరమైన విషయం అని, అలాగే పిల్లల భవిష్యత్తు బంగారు బాటలో నడుస్తుంది అని ఆయన తెలియచేశారు. అలాగే స్కూల్ ప్రిన్సిపాల్ ఎం ఎస్. సుధా మాట్లాడుతూ " గీతా సమ్మర్ క్యాంప్ లో మీరు చాలా నేర్చుకుంటారు, బాగా ఆనందాన్ని పొందుతారు అన్నారు, అలాగే ఇక్కడ (పిల్లలు) మీరంతా కూడా భగవద్గీత తో పాటు, శ్లోకాలు, కథలు, డాన్స్, ఆర్ట్, క్రాఫ్ట్ అన్ని ఆడుతూ, పాడుతూ నేర్చుకోవచ్చు అని చెప్పి పిల్లలకి ఎంతో ప్రోత్సాహాన్ని అందించారు. ఇస్కాన్ కూకట్ పల్లి ప్రెసిడెంట్ మహాశృంగా దాస్ ప్రభుజి మాట్లాడుతూ ఎమ్మెల్యే కి, స్కూల్ యాజమాన్యానికి, అలాగే గీతా సమ్మర్ క్యాంప్ లో తమ పిల్లలని జాయిన్ చేస్తున్న తల్లిదండ్రులందరికి, పిల్లలకి జ్ఞానాన్ని భోదించడానికి కృషి చేస్తున్న ప్రతి ఇస్కాన్ సభ్యులందరికి, వాలంటీర్స్ కి పేరుపేరుగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్యాబినెట్ భేటీ

**ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె, కాళేశ్వరం ప్రాజెక్టు,మెట్రో స్వాధీనం, జడ్పీటీసీ, ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపై కీలక నిర్ణయాలకు అవకాశం**

**ఇందిరమ్మ కుటుంబ బీమా విధివిధానాల ఖరారు?**


**కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీల అభ్యర్థిత్వం, సీపెక్ సర్వే వివరాలపై మంత్రివర్గంలో చర్చ**

**ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక నిర్వహణపై కూడా..**



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె, కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర మంత్రివర్గం గురువారం సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సచివాలయంలో ఈ భేటీ జరగనుంది. ఆర్టీసీ సమ్మె, హైకోర్టు తీర్పుతోపాటు మెట్రో రైలు ప్రాజెక్టు స్వాధీనం, జడ్పీటీసీ, ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల నిర్వహణ, ఇందిరమ్మ కుటుంబ బీమా విధి విధానాల ఖరారు తదితర అంశాలపై ఈ భేటీలో నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తున్న 32 సమస్యలపై మంత్రివర్గం చర్చించనుంది. అన్ని అంశాలను పరిశీలించి సమ్మె పరిష్కారానికి నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై కూడా మంత్రివర్గం చర్చిస్తుందని అంటున్నారు. అదే సమయంలో ఇతర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉన్న అవకాశాలు, పీఆర్సీ నివేదికలు, పెండింగ్ డీఏలు, ఫిట్‌మెంట్ ప్రకటించాలంటూ చేస్తున్న ఉద్యోగ సంఘాల డిమాండ్లపైనా నిర్ణయం తీసుకునే అవకాశం కూడా ఉంది. ఇక, పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. ఈ అంశంలో తదుపరి చర్యలపై మంత్రి వర్గం చర్చించనుంది. ఇక, ఏప్రిల్ 30వ తేదీలోగా హైదరాబాద్‌లోని మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీకి చెల్లించాల్సిన బకాయిలు, ఇతరత్రా రుణాల కోసం రూ.13వేల కోట్లను రుణంగా తీసుకోనున్నారు. ఈ రుణం ఇచ్చేందుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ సుముఖత వ్యక్తం చేసినట్టు సమాచారం. రుణ సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన తర్వాత రుణాన్ని తీసుకుంటారు. మరోపక్క, రాష్ట్రంలోని కోటి 15లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించింది. జూన్ 2 నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పథకం విధివిధానాల ఖరారుపై మంత్రివర్గంలో చర్చించనున్నారని తెలిసింది. ఇక, ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల నిర్వహణపై కూడా మంత్రిమండలి గురువారం కీలక నిర్ణయం తీసుకోనుందని సమాచారం. జనగణన ప్రక్రియకు ఇబ్బంది లేకుండా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా జూన్ 2న నిర్వహించాల్సిన ప్రత్యేక కార్యక్రమాలపైనా మంత్రులు చర్చించనున్నారు. అలాగే, సనత్‌నగర్ టిమ్స్, భారత్ ఫ్యూచర్ సిటీలోని ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనాల ప్రారంభానికి తీసుకోవాలని చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇదేకాక, కోదండరాం, అజారుద్దీన్‌ను గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రతిపాదించగా.. దానిపై గవర్నర్ ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై కూడా చర్చించే అవకాశముంది. అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు చెల్లించాల్సిన పరిహారం, ధాన్యంసేకరణతోపాటు ప్రభుత్వం విడుదల చేసిన కుల సర్వే (సీపెక్)కి సంబంధించిన అంశాలపైనా చర్చించనున్నారు. అలాగే పలు కంపెనీలకు భూముల కేటాయింపు, సీఎ?సఆర్ ఫండ్ పెంపు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది.

## కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత మాటలు నీటిమీది రాతలేనని తేటతెల్లమైంది : బిఆర్ఎస్ నాయకులు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టేను ఇస్తూ తీసుకున్న నిర్ణయంపై కుత్బుల్లాపూర్ లోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గారు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశానుసారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు డివిజన్లకు చెందిన పార్టీ అధ్యక్షులు, నాయకులు ఒక ప్రకటనలో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ కుటిల రాజకీయాలను ఎండగట్టారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....**

కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత మాటలు నీటిమీది రాతలేనని మరొమారు హైకోర్ట్ తీర్పుతో తేటతెల్లమైంది. ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న తీరుకు ఈ తీర్పు చెంపపెట్టు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును రెండున్నరేళ్లుగా పడావు పెట్టి రైతులను గోసపెట్టిన రేవంత్ సర్కార్ రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలి. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని, ఇది ముమ్మాటికీ కక్ష్యసాధింపు రాజకీయాలేనని ఈ విషయాన్నే నేడు హైకోర్ట్ తీర్పుతో నిరూపితమైందన్నారు. అధికారం ఉంది కదా అని భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దేశంలోని న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైంది. అది పీసీ ఘోష్ కమిషన్ కాదని, ముమ్మాటికీ పీసీసీ ( పి సి సి) నివేదికని బీఆర్ఎస్ పార్టీ ముందు నుంచి చెబుతున్న మాట ఇవ్వాళ అక్షరాల నిజమని తేలిపోయింది. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగ మాజీ సీఎం కేసీఆర్ తోపాటు హరీష్ రావు పై చర్యలు తీసుకోవద్దు తీర్పు వెలువరించిన చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం నివేదికలో పిటిషనర్లపై చేసిన ఆరోపణలు అర్థరహితం కమిషన్ పరిధి దాటి కొందరి ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యాఖ్యలు చేసింది. విచారణలో నిర్ధారిత విధానాలు, నిబంధనలు పాటించలేదు అభియోగాలు మోపే ముందు వారి వాదనలు వినలేదు. కానీ కమిషన్ నిందారోపనలు చేసే ముందు వాటికి సంబంధించిన ఆధారాలు అందించాలి సాక్షులను ప్రశ్నించే అవకాశం ఇవ్వాలి.. అలా చేయక పోవడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ఈ సమావేశంలో గాజుల రామారం, రంగారెడ్డి నగర్, చింతల్, సూరారం కాలనీ, సుభాష్ నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్లకు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## సమ్మె విరమించకపోతే కఠినమైన చర్యలు తప్పవు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** ఆర్టీసీ సిబ్బందికి యాజమాన్యం హెచ్చరిక పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం ఒక వివాదం పెండింగ్లో ఉన్నప్పుడు సమ్మెకు దిగడం చట్టవిరుద్ధం చట్టవిరుద్ధమైన సమ్మెలో పాల్గొనే వారిపై వేతన కోతతో పాటు, కఠిన చర్యలు తప్పవు ఇప్పటికైనా సమ్మెను విరమించి విధుల్లో చేరాలని విజ్ఞప్తి -- టీజీఎస్ ఆర్టీసీ చైర్మన్ వై.నాగిరెడ్డి

## కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ లో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి శ్రీ భవాని శివ శంకర స్వామి వారి దేవాలయ ద్వితీయ పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండిరమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ వారు రమేష్ నీ శాలువాతో సత్కరించారు కమిటీ సభ్యులను రమేష్ అభినందించారు. కార్యక్రమంలో మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈనెల 26న బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, తూము వేణు, దినేష్ కుమార్, గంధం రాజు, మస్తాన్ రెడ్డి,రంగా మోహన్, కనకయ్య, బాలరాజు, కృష్ణ మూర్తి, గోపాల్ రెడ్డి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## బాప్‌రే.. పరగడుపునే బెల్లం తింటే ఇన్ని లాభాలా..? అస్సలు ఊహించలేరు..



ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కొద్దిగా బెల్లం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఖాళీ కడుపుతో కాస్త బెల్లం తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని చెప్తున్నారు నిపుణులు. జీర్ణ సమస్యలు దూరమవుతాయి. శరీరంలోని టాక్సిన్లు బయటకు వెళ్లడంలో హెల్ప్ చేస్తుంది. దీనిలోని ఐరన్, జింక్, సెలెనియం వంటి మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిలోని పోషకాలు అనేక సమస్యలను దూరం చేస్తాయి. అవేంటో తెలుసుకుందాం. ఉదయాన్నే బెల్లం తినటం వల్ల మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడేవారు గోరువెచ్చని నీటితో బెల్లం తీసుకుంటే మంచిది. ఇది లివర్?ని డీటాక్స్ చేసి.. కాలేయంలోని ఫ్లష్?ని, టాక్సిన్లను బయటకు పంపేస్తుంది. ఖాళీ కడుపుతో బెల్లం తీసుకోవటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ లెవెల్స్?ని పెంచి.. ఎనిమియా సమస్యల నుంచి దూరం చేస్తుంది. సహజమైన కార్బ్స్ శరీరానికి అందుతాయి. ఇవి శరీరానికి మంచి ఎనర్జీని అందిస్తాయి. దంతాల ఆరోగ్యాన్ని కాపాడటంలో బెల్లం సహాయపడుతుంది. దీనిలోని కాల్షియం దంతక్షయం ఏర్పడకుండా రక్షిస్తుంది. చిగుళ్లను బలంగా మారుస్తుంది. బెల్లంలో పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి మలబద్ధకం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధ సమస్యలు ఏర్పడుకుండా కాపాడుతాయి. కొంతమందికి ఉదయం లేవగానే వాంతులు, వికారం వంటి సమస్యలు ఏర్పడుతుంటాయి. వీటి నుంచి బయటపడేందుకు బెల్లం తినడం మంచిది. ఉదయాన్నే 5 నుంచి 10 గ్రాముల బెల్లం తీసుకోవచ్చు. రెగ్యులర్?గా తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి. ఎక్కువ బెల్లం తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. కడుపు ఉబ్బరం కూడా అవుతుంది. చలికాలంలో లేదా చల్లగా ఉన్న సమయాల్లో బెల్లం తింటే మంచి ప్రయోజనాలు పొందవచ్చు. నడుము, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయి బాధపడేవారు ఉదయం కొద్దిగా బెల్లం తినడం అలవాటు చేసుకోండి. ఇది బెల్లీ ఫ్యాట్ కరిగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. కొందరు ఉదయం లేవగానే తలనొప్పితో బాధపడుతుంటారు. ఇలాంటి వారు రోజూ బెల్లం తినడం వల్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. జుట్టు రాలడం సమస్య ఎక్కువగా ఉన్నవారు ఉదయం పూట బెల్లం తినడం అలవాటు చేసుకోండి. దీనిలోని పోషకాలు జుట్టును ఒత్తుగా పెరిగేలా చేస్తాయి. బెల్లంలో ఐరన్, కాల్షియం వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడంలో సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. బెల్లంలోని పోషకాలు చర్మంపై ముడతలు, మచ్చలు ఏర్పడకుండా కాపాడుతుంది. తద్వారా వయసు పెరిగినా యవ్వనంగా కనిపిస్తారు.

## చియా సీడ్స్ రోజూ తింటున్నారా..? నెల రోజుల్లో మీ శరీరంలో జరిగేది ఇదే..!



చియా సీడ్స్‌లో ఉండే కాల్షియం, బోరాన్ ఎముకల ధృడత్వానికి తోడ్పడుతుంది. రోజుకు ఒకటిన్నర టీ స్పూనుల చియా సీడ్స్ అరకప్పు నీటిలో రెండు గంటల పాటు నానబెట్టి ఆహారంతో పాటు తీసుకుంటే మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. పాలు, బియ్యం మిశ్రమం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పాలతో అన్నం వండుకుని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి వివిధ ప్రయోజనాలు లభిస్తాయి. చియా సీడ్స్.. ఇటీవలి కాలంలో బాగా ప్రాచుర్యం పెందిన బెస్ట్ వెయిట్ లాస్ ఆహారం. చిన్నగా నల్లని రంగులో ఉండే చియా సీడ్స్..పోషకాల ఖజానాగా చెబుతారు. వీటిని ఆహారంలో భాగంగా తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. చియా సీడ్స్‌లో శరీరానికి రోజువారీ కావాల్సిన కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్, కొవ్వులు పుష్కలంగా లభిస్తాయి. ఛియా సీడ్స్‌లో విటిమన్ ఏ,బి,ఇ, డితో పాటు నియాసన్, థియామిన్, కాల్షియం, పొటాసియం, ఫాస్పరస్, కాపర్, జింక్ మాంగనీస్, ఐరన్, అయోడిన్, సల్ఫర్ ఉంటాయి. చియా సీడ్స్‌లో నాచురల్ ఫెనొలిక్ అత్యంత శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. చియా సీడ్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ వ్యాధుల నుంచి చర్మాన్ని మరమ్మత్తు చేసి ముడతలు పడకుండా కాపాడుతుంది. చియా సీడ్స్ ఆహారంలో తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. చియా సీడ్స్‌లో ఉండే ఫైబర్ త్వరగా ఆకలి తీరేలా చేస్తాయి. చియా సీడ్స్ వల్ల శరీర బరువు క్రమంగా తగ్గించుకోడానికి దోహదం చేస్తాయి. చియా సీడ్స్‌లో ఉండే ఫైబర్ ఆరోగ్యానికి సహాయకారులైన బాక్టీరియాకు ఆహారంగా పనిచేసి జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేసేలా చేస్తుంది. చియా సీడ్స్‌లో లినో లెనిక్ యాసిడ్ అనే ఫాటీ యాసిడ్ కొవ్వులో మాత్రమే కరిగే గుణం ఉన్న ఏ,డి,ఇ,కె విటమిన్లను శరీరం సక్రమంగా వినియోగించుకునేలా చేస్తుంది. చియా సీడ్స్‌లో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పరిమాణం సొలమన్ చేపల్లో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ కంటే అధికంగా ఉంటుంది. చియా సీడ్స్‌లో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ శరీరంలో కణాల వాపును, అధిక రక్తపోటును, కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. చియా సీడ్స్‌లో ఉండే ఆల్ఫాలిపోయిక్ యాసిడ్ స్త్రీలలో వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్, సెర్వైకల్ క్యాన్సర్‌లను నివారించడానికి ఉపకరిస్తాయి. చియా సీడ్స్ శరీరంలో జీవ క్రియ పెంచడం ద్వారా బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించి అనేక వ్యాధుల నుంచి రక్షిస్తుంది.

**ఏం తిన్న అసిడిటీ వదలడం లేదా..? ఇది తాగితే శాశ్వత పరిష్కారం..!**

చియా సీడ్స్‌లో ఉండే కాల్షియం, బోరాన్ ఎముకల ధృడత్వానికి తోడ్పడుతుంది. రోజుకు ఒకటిన్నర టీ స్పూనుల చియా సీడ్స్ అరకప్పు నీటిలో రెండు గంటల పాటు నానబెట్టి ఆహారంతో పాటు తీసుకుంటే మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. పాలు, బియ్యం మిశ్రమం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పాలతో అన్నం వండుకుని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి వివిధ ప్రయోజనాలు లభిస్తాయి.

## ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ "పి.జే.ఆర్ నగర్ "లోని శ్రీశ్రీశ్రీ రేణుకఎల్లమ్మ పోచమ్మ తల్లి దేవాలయం





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** పునరనిర్మాణం ప్రారంభోత్సవ కోసం, ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక భూమి పూజ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు "ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్" దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మరియు "ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" శశిధర్ ని ముఖ్యఅతిధులుగా ఆహ్వానించటం జరిగింది.వారి ఆహ్వానంమేరకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పునరనిర్మాణం పనులు ప్రారంభించటం జరిగింది.ఈ కార్యక్రమంలో సమ్మ రెడ్డి, శివ రాజ్ గౌడ్, పోశెట్టి గౌడ్,మున్నా,బాల స్వామి, మహేష్,శ్రీను,తరుణ్, వెంకట్, శ్రీను,మణి, సంగమేష్, అగ్ర వాసు, రాములు గౌడ్,రవి, గోపాల్,బాబ్జి మరియు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## గంగను భూమికి తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన త్యాగం....సేవాభావానికి నిత్యస్ఫూర్తి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 23-26:** భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని జగద్గిరిగుట్టలో నిర్వహించిన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మానవాళి సంరక్షణకై గంగను భువిపైకి తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన త్యాగం సేవాభావానికి నిత్యస్ఫూర్తి అని, భగీరథుడి సంకల్పం మన పనిలో అసాధ్యం కానిది ఏది లేదనే విషయాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు సుదర్శన్ సాగర్, వైస్ చైర్మన్ రాములు సాగర్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్ భీమయ్య సాగర్, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, బాబు గౌడ్, పాపులు గౌడ్, విటల్, దాసు, మల్లేష్ గౌడ్, శశిధర్ ముదిరాజ్, ప్రభాకర్, మెట్ల శీను, గోపాల్, మహేందర్, నాని, ముంతాజ్, అంజి, భూపతి రెడ్డి, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైన్ టికెట్ ధరకే ఫ్లైట్ జర్నీ.. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బంపర్ ఆఫర్



ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లాష్ సేల్‌లో కేవలం రూ. 1300కే విమాన టికెట్లను అందిస్తోంది, దీంతో పాటు ఎలాంటి కన్వీనియెన్స్ ఫీజు లేకుండా ప్రయాణికులకు అవకాశం కల్పిస్తోంది. ఈ ప్రత్యేక ఆఫర్ కేవలం ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేసే వారికి మాత్రమే వర్తిస్తుంది. ఈ సీమిత కాల ఆఫర్ కింద టికెట్ బుకింగ్ ఇప్పటికే మొదలైంది, మే 18 వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది. తక్కువ ధరలో విమాన ప్రయాణం చేసే ఈ అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు ప్రయాణికులు ఉత్సాహంగా టికెట్లు బుక్ చేస్తున్నారు. విమాన ప్రయాణికులకు శుభవార్త. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులను ఆకర్షించేందుకు ప్రత్యేక తగ్గింపు ధరలను ప్రకటించింది. కేవలం రూ. 1300 ప్రారంభ ధరతో టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయని సంస్థ తెలిపింది. ఈ 'ఫ్లాష్ సేల్' ద్వారా పరిమిత కాలానికి మాత్రమే తక్కువ ధరలో ప్రయాణించే అవకాశం లభిస్తుంది. ప్రముఖ విమానయాన సంస్థ అయిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తన వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తెచ్చింది. వివిధ గమ్యస్థానాలకు వెళ్లే విమాన టిక్కెట్లపై భారీ తగ్గింపును అందిస్తోంది. ఈ సేల్‌లో టిక్కెట్ల ధరలు కేవలం రూ. 1300 నుండి ప్రారంభమవుతుండటంతో, విమాన ప్రయాణం చేయాలనుకునే వారికి ఇది ఒక గొప్ప అవకాశం ఈ ప్రత్యేక ఆఫర్ పరిమిత కాలం వరకే అందుబాటులో ఉంటుందని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ స్పష్టం చేసింది. ప్రయాణికులు త్వరగా స్పందించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. ఈ తగ్గింపు ధరలు ఎప్పటి వరకు అందుబాటులో ఉంటాయనే దానిపై సంస్థ త్వరలో మరిన్ని వివరాలు వెల్లడించనుంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తీసుకువచ్చిన ఈ ఆకర్షణీయమైన ఆఫర్, సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. తక్కువ ధరల కారణంగా ఎక్కువ మంది ప్రయాణికులు విమాన ప్రయాణం వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. కాబట్టి, మీరు కూడా తక్కువ ఖర్చుతో విమానంలో ప్రయాణించాలని భావిస్తున్నట్లయితే, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ యొక్క ఈ ప్రత్యేక ఆఫర్‌ను పరిశీలించడం మంచిది. మరిన్ని వివరాలు మరియు టిక్కెట్ల బుకింగ్ కోసం ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.

## చర్మం పొడి బారి ఇబ్బంది పెడుతోందా.. ఇంట్లోని వస్తువులతో ఈ చిట్కాలు ట్రై చేసి చూడండి..




కొంతమంది చర్మం పొడిగా ఉంటుంది. ఇటువంటి చర్మం గలవారు చర్మ సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చిన్న వయసులోనే ముడతలు వచ్చే అవకాశం ఉంది. కనుక చర్మంలో తేమను కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఈ రోజు పొడి చర్మానికి జీవం పోసే 6 సహజ పదార్థాల గురించి తెలుసుకుందాం.. అవి చర్మాన్ని వెన్నలా మృదువుగా చేస్తాయి. పొడి చర్మం చాలా సాధారణ సమస్య. ఇటువంటి చర్మం కలవారు ఏ సీజన్ లోనైనా జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో కూడా వీరు చర్మం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలి. ఇటువంటి చర్మం ఉన్నవారు ముఖం నుంచి చేతులు కాళ్ళ వరకు ముడతలతో కనిపిస్తుంది. చర్మంలో తేమ లేనప్పుడు.. చర్మం చాలా బిగుతుగా ముడతలతో నిండి పోతుంది. అందువల్ల, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే.. అకాల వృద్ధాప్యం కూడా సంభవించవచ్చు. పొడి చర్మానికి తగిన విధంగా పోషణ తీసుకోవడం చాలా ముఖ్యం. దీనితో పాటు హైడ్రేషన్ గా ఉంచుకోవడానికి పుష్కలంగా నీరు త్రాగడం, ఆరోగ్యకరమైన పానీయాలు తీసుకోవడం, నీరు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుతం పొడి చర్మంలో తేమను నిర్వహించడానికి, చర్మాన్ని పోషించడానికి పనిచేసే కొన్ని పదార్థాల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. ఎవరైనా పొడి చర్మంతో ఇబ్బంది పడుతుంటే.. కఠినమైన సబ్బు ఉపయోగించరాదు. వేడి నీటితో స్నానం చేయరాదు. ఇలా చేయడం వలన చర్మం మరింత పొడిగా మారుతుంది. పొడి చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోకపోతే చాలా సార్లు చర్మంపై గీతలు ,పగుళ్లు వంటి సమస్యలు కూడా వస్తాయి. పొడి చర్మాన్ని మృదువుగా మార్చే అద్భుతమైన పదార్థాల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. కలబంద: కలబంద చర్మంపై అద్భుతమైన ప్రభావాలను చూపుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. పొడి చర్మం ఉన్న వారు అలోవెరా జెల్‌లో విటమిన్ ఇ క్యాప్సూల్స్ కలిపి ప్రతిరోజూ అప్లై చేయండి. ఇది మచ్చలను తగ్గించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది.

**శని జయంతి రోజున చేయాల్సిన పనులు చేయకూడని పనులు ఏమిటంటే**

బాదం నూనె: బాదం నూనె కూడా చర్మానికి చాలా మంచిది. పొడి చర్మం ఉంటే, ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు బాదం నూనెను రాయండి. ఇందులో విటమిన్ ఇ కూడా ఉంది. ఇది చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది చర్మ ఛాయను మెరుగుపరుస్తుంది. నిస్తేజంగా ఉన్న చర్మానికి కొత్త జీవాన్ని తెస్తుంది. ఈ స్క్రబ్ ని అప్లై చేయండి: పొడి చర్మం కారణంగా, మృతకణాలు పేరుకుపోతాయి. వీటిని స్క్రబ్బింగ్ ద్వారా తొలగించాల్సి ఉంటుంది. చర్మంలో తేమను కాపాడుకోవడానికి, రంధ్రాలను లోతుగా శుభ్రపరిచే బాదం స్క్రబ్‌ను తయారు చేసుకోవచ్చు. దీని కోసం, బాదం పొడి, తేనె, పెరుగు, లవంగాల పొడి కలపండి. ఈ మిశ్రమంతో చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయండి. దేశీ నెయ్యి: చర్మానికి పోషణ ఇవ్వడానికి దేశీ నెయ్యిని ఉపయోగించవచ్చు. ఇది చర్మాన్ని లోతుగా తేమగా ఉంచుతుంది. ఇది సరళంగా చేస్తుంది. తద్వారా ముడతలు, సన్నని గీతలు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. కొబ్బరి నూనె: చర్మం పొడిగా ఉంటే ముఖం, మెడ, చేతులు, కాళ్ళను వారానికి కనీసం మూడు సార్లు కొబ్బరి నూనెతో మసాజ్ చేయండి. ఇది చర్మాన్ని లోతుగా పోషించి మృదువుగా చేస్తుంది. కొబ్బరి నూనె అనేక ఇతర చర్మ సమస్యలను తొలగించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. ఏ ఫేస్ ప్యాక్ అప్లై చేయాలంటే.. చర్మం పొడిగా ఉంటే పెరుగు, తేనె, చిటికెడు పసుపు, గంధపు పొడి, రోజ్ వాటర్, కలబంద జెల్, గ్లిజరిన్ కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోండి. ఈ ప్యాక్‌ను ముఖంపై 20 నిమిషాలు అప్లై చేసి తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండుసార్లు చేయడం వలన చర్మానికి మేలు చేస్తుంది. ఇది మీ చర్మాన్ని మృదువుగా చేయడమే కాదు మీ రంగును మెరుగుపరుస్తుంది. సహజమైన మెరుపును తెస్తుంది. ఈ ప్యాక్ టానింగ్ తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

## భారత్ పాక్ దేశాల బోర్డర్‌లో ఉన్న ఈ గ్రామం భూలోక స్వర్గం.. రెండు గ్రామాలను కలిపే నది







భారతదేశంలో చూడదగ్గ అందాలతో అలరించే ప్రదేశాలు చాలా ఉన్నాయి. ఈ ప్రదేశాలు మీకు ఒక కలల ప్రపంచంలా అనిపిస్తాయి. మీరు కూడా ఈ వేసవిలో హిల్ స్టేషన్‌కి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే.. ఈ రోజు మేము ఒక భూతల స్వర్గపు ప్రదేశం గురించి కనుగొన్నాము. ఈ ప్రదేశం చాలా అందంగా ఉంటుంది. ఒక్కసారి ఇక్కడకు వెళ్తే.. తిరిగి రావాలని మీకు అనిపించదు. ఆ హిల్ స్టేషన్ భారతదేశం.. పాకిస్తాన్ మధ్య ఉన్న అందమైన గ్రామం భూతల స్వర్గం అని చెప్పవచ్చు. వేసవి సెలవులు మొదలయ్యాయి. పిల్లలను అందమైన ప్రదేశాలకు తీసుకుని వెళ్ళడానికి తల్లిదండ్రులు ఆసక్తిని చూపిస్తారు. అటువంటి పరిస్థితిలో వేసవి సెలవుల్లో చల్లని ప్రదేశానికి వెళ్లాలని ప్లాన్ చేసుకునేవారు మనాలి, సిమ్లా, ముస్సోరీ లేదా నైనిటాల్ వంటి ప్రదేశాలను సందర్శించాలని ఆలోచిస్తూ ఉంటారు. అయితే ఈ ప్రదేశాలు ఇప్పటికె రద్దీగా మారాయి. కనుక ఈ రోజు అందమైన .. తక్కువ రద్దీ ఉన్న స్థలం గురించి తెలుసుకుందాం. అంతే కాదు ఈ ప్రదేశం ఏదైనా విదేశీ హిల్ స్టేషన్ అనిపిస్తుంది. వేసవి సెలవులు మొదలయ్యాయి. పిల్లలను అందమైన ప్రదేశాలకు తీసుకుని వెళ్ళడానికి తల్లిదండ్రులు ఆసక్తిని చూపిస్తారు. అటువంటి పరిస్థితిలో వేసవి సెలవుల్లో చల్లని ప్రదేశానికి వెళ్లాలని ప్లాన్ చేసుకునేవారు మనాలి, సిమ్లా, ముస్సోరీ లేదా నైనిటాల్ వంటి ప్రదేశాలను సందర్శించాలని ఆలోచిస్తూ ఉంటారు. అయితే ఈ ప్రదేశాలు ఇప్పటికె రద్దీగా మారాయి. కనుక ఈ రోజు అందమైన .. తక్కువ రద్దీ ఉన్న స్థలం గురించి తెలుసుకుందాం. అంతే కాదు ఈ ప్రదేశం ఏదైనా విదేశీ హిల్ స్టేషన్ అనిపిస్తుంది.


1 / 8

ఈ హిల్ స్టేషన్ భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న కరణ్ లోయ. ఇది జమ్మూ కాశ్మీర్‌లో భారతదేశం.. పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖకు చాలా దగ్గరగా ఉన్న చాలా అందమైన, ప్రశాంతమైన గ్రామం. కనుక ఈ రోజు ఆ అందమైన హిల్ స్టేషన్ గురించి.. ఇక్కడికి ఎలా చేరుకోవచ్చు, ఏమి చూడవచ్చు? ఇది ఎందుకు అంత ప్రత్యేకమైనది అనే విషయాల గురించి తెలుసుకుందాం?

ఈ హిల్ స్టేషన్ భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న కరణ్ లోయ. ఇది జమ్మూ కాశ్మీర్‌లో భారతదేశం.. పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖకు చాలా దగ్గరగా ఉన్న చాలా అందమైన, ప్రశాంతమైన గ్రామం. కనుక ఈ రోజు ఆ అందమైన హిల్ స్టేషన్ గురించి.. ఇక్కడికి ఎలా చేరుకోవచ్చు, ఏమి చూడవచ్చు? ఇది ఎందుకు అంత ప్రత్యేకమైనది అనే విషయాల గురించి తెలుసుకుందాం?

2 / 8

జమ్మూ కాశ్మీర్‌లోని కుపర్వారాలో ఉన్న ఈ గ్రామం ఇటీవల పర్యాటక రంగం కోసం తెరవబడింది. ఇక్కడకు వచ్చిన పర్యాటకులు అందమైన ప్రకృతిని ఎంజాయ్ చేస్తున్నారు. ఈ కరణ్ గ్రామం గురించి మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ గ్రామానికి ఒక వైపు భారతదేశం, మరోవైపు పాకిస్తాన్ ఉన్నాయి. రెండు వైపులా ఒకే నది ప్రవహిస్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. రెండు వైపులా ఉన్న ప్రజలు ఒకరినొకరు చూసుకునేవారు. కొంచెం కొంచెం సంభాషణ కూడా చేసుకునేవారు జమ్మూ కాశ్మీర్‌లోని కుపర్వారాలో ఉన్న ఈ గ్రామం ఇటీవల పర్యాటక రంగం కోసం తెరవబడింది. ఇక్కడకు వచ్చిన పర్యాటకులు అందమైన ప్రకృతిని ఎంజాయ్ చేస్తున్నారు. ఈ కరణ్ గ్రామం గురించి మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ గ్రామానికి ఒక వైపు భారతదేశం, మరోవైపు పాకిస్తాన్ ఉన్నాయి. రెండు వైపులా ఒకే నది ప్రవహిస్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. రెండు వైపులా ఉన్న ప్రజలు ఒకరినొకరు చూసుకునేవారు. కొంచెం కొంచెం సంభాషణ కూడా చేసుకునేవారు



3 / 8

భద్రతా కారణాల దృష్ట్యా ఇప్పుడు ఈ గ్రామాల మధ్య కొన్ని పరిమితమైన కండిషన్స్ అమలులో ఉన్నాయి. అయితే స్థానిక ప్రజలు ఇప్పటికీ ఆ పాత సోదరభావాన్ని గుర్తుంచుకుంటారు. కరోన్ లోయ అందాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రదేశం సహజ సౌందర్యం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడకు ఒకసారి వచ్చిన వారు జీవితాంతం ఈ జ్ఞాపకాలను తమ హృదయంలో ఉంచుకుంటారు. భద్రతా కారణాల దృష్ట్యా ఇప్పుడు ఈ గ్రామాల మధ్య కొన్ని పరిమితమైన కండిషన్స్ అమలులో ఉన్నాయి. అయితే స్థానిక ప్రజలు ఇప్పటికీ ఆ పాత సోదరభావాన్ని గుర్తుంచుకుంటారు. కరోన్ లోయ అందాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రదేశం సహజ సౌందర్యం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడకు ఒకసారి వచ్చిన వారు జీవితాంతం ఈ జ్ఞాపకాలను తమ హృదయంలో ఉంచుకుంటారు.

4 / 8

భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న ఈ కొండ ప్రాంతం స్వర్గంలా అందంగా కనిపిస్తుంది. పర్వతాలు, పచ్చదనం, నదులు, చాలా ప్రశాంతత ఉన్న చోట. కరణ్ వ్యాలీకి సంబంధించిన అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇక్కడ జనసమూహం లేదా హారన్ల శబ్దం ఉండదు. పక్షుల కిలకిలరావాలు, ప్రవహించే నది గర్జన శబ్దం, పచ్చని పర్వతాల నీడ మాత్రమే మీకు లభిస్తుంది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న ఈ కొండ ప్రాంతం స్వర్గంలా అందంగా కనిపిస్తుంది. పర్వతాలు, పచ్చదనం, నదులు, చాలా ప్రశాంతత ఉన్న చోట. కరణ్ వ్యాలీకి సంబంధించిన అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇక్కడ జనసమూహం లేదా హారన్ల శబ్దం ఉండదు. పక్షుల కిలకిలరావాలు, ప్రవహించే నది గర్జన శబ్దం, పచ్చని పర్వతాల నీడ మాత్రమే మీకు లభిస్తుంది.

5 / 8

ఇక్కడి లోయలు చాలా పచ్చగా, విశాలంగా ఉన్నాయి. మీరు సినిమా సెట్ మీద నిలబడి ఉన్నట్లు అనిపిస్తుంది. ఇక్కడ సాంప్రదాయ చెక్క ఇళ్ళు, పొలాల్లో పనిచేసే వ్యక్తులు, ఎత్తైన పర్వతాలను చూస్తారు. ఇక్కడి లోయలు చాలా పచ్చగా, విశాలంగా ఉన్నాయి. మీరు సినిమా సెట్ మీద నిలబడి ఉన్నట్లు అనిపిస్తుంది. ఇక్కడ సాంప్రదాయ చెక్క ఇళ్ళు, పొలాల్లో పనిచేసే వ్యక్తులు, ఎత్తైన పర్వతాలను చూస్తారు.

6 / 8

ఈ లోయ గుండా కిషన్ గంగా నది ప్రవహిస్తుంది. ఇది ఈ ప్రాంత అందాన్ని మరింత పెంచుతుంది. నదిలోని స్వచ్ఛమైన,చల్లని నీరు స్ఫటిక నీలం రంగులో కనిపిస్తుంది. దీని ఒడ్డున కూర్చుని సూర్యాస్తమయాన్ని చూడటం ఒక చిరస్మరణీయ అనుభవంగా మారుతుంది. ఈ లోయ గుండా కిషన్ గంగా నది ప్రవహిస్తుంది. ఇది ఈ ప్రాంత అందాన్ని మరింత పెంచుతుంది. నదిలోని స్వచ్ఛమైన,చల్లని నీరు స్ఫటిక నీలం రంగులో కనిపిస్తుంది. దీని ఒడ్డున కూర్చుని సూర్యాస్తమయాన్ని చూడటం ఒక చిరస్మరణీయ అనుభవంగా మారుతుంది.

7 / 8

కరణ్ వ్యాలీకి సమీప విమానాశ్రయం శ్రీనగర్. ఇది ఇక్కడి నుంచి దాదాపు 110 కి.మీ. దూరంలో ఉంది. మీరు శ్రీనగర్ నుంచి కుప్వారాకు టాక్సీ లేదా స్థానిక రవాణా ద్వారా ప్రయాణించవచ్చు. దీని తరువాత కుప్వారా నుంచి కొండ రోడ్ల ద్వారా వాహనాల ద్వారా చేరుకోవచ్చు. ఆ దారి కొంచెం కష్టమే.. అయితే అక్కడికి చేరుకున్నప్పుడు మీ అలసట అంతా మర్చిపోతారు. ఈ ప్రదేశం %రూాజ% కి సమీపంలో ఉంది.. కనుక ఇక్కడికి వెళ్లే ముందు స్థానిక గైడ్ అనుమతి, సహాయం తప్పనిసరి. ముందు స్థానిక గైడ్ అనుమతి, సహాయం తప్పనిసరి.